www.jananinadam.com

RNI NO:TGTEL/25/A0870

Follow:

# జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక



**జిల్లా వారిగా విలేకర్లు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ . అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న జననినాదం తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గత వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను,

సంప్రదించాల్సి నెంబర్

9550100197,9490111460



మంగళవారం 02-06- 2026

సంపుటి: 2 సంచిక: 37

ఆసిఫాబాద్ Asifabad

హైదరాబాద్ Hyderabad

ఎడిటర్ : జాధవ్ రోహిదాష్

Editor: JADAV ROHIDAS

పేజీలు : 10

వెల: రూ.2.00

Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , www.jananinadam.com




2వ పేజీలో...

## కొనసాగుతున్న ఎండల తీవ్రత

### పలు జిల్లాల్లో గతేడాది కన్నా మిన్నగా ఉష్ణోగ్రతలు

హైదరాబాద్,జూన్ 01: రాష్ట్రంలో ఎండల తీవ్రత కొనసాగు తోంది. రుతపదనాలుడాద ఇండాలేదు. ఈ క్రమంలో అనేక జిల్లాల్లో ఎండల తీవ్రత పెరిగింది. నిరులితో పోలిస్తే రాష్ట్రవ్యాప్తంగా 5 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వాతావరణ శాఖ తెలిపింది.పార టీజీపీ ఎ.లీజీపీన్స్ లోఓఎంఆర్ కం వరీక్షకు గంటపారదర్శకతఅందరికీ ప్రభుతెలంగాణ పబ్లిక్ పరీ ఇకపై కంప్యూటర్ వెంకటేశం స్పష్టం మీడియాతో మాట్లాడ కంప్యూటర్ ఆధారిత పొలిస్తే ఇది ఎంతో సు చేసే వెసులుబాటు ఈ ప్రవేశపెడుతున్నామని



## సుప్రీంకోర్టుకు ఐదురుగు జడ్జిలు

### కేంద్రన్యాయశాఖ నోటిఫికేషన్ విడుదల

న్యూఢిల్లీ, డౌన్01: సుప్రీం కోర్టులో ఐదుగురు కొత్త న్యాయమూర్తులను నియమించినట్లు కేంద్ర న్యాయశాఖ సోదువారం నోటిఫి కేషన్ వెలువరించింది. ఈ జాబితాలో సీనియర్ న్యాయవాది బి మోహన, ప్రస్తుతం దాండే హైకోర్టు పీడే జస్టిస్ శ్రీ చంద్రశేఖర్, ప్రస్తుత పంజాబ్ హరియాణా హైకోర్టు సీడే జస్టిస్ షీల్ 2 సీడే ఆస్టిస్ సంజీవ్ సన్దేవ్ జమ్మూకశ్మీర్ హైకోర్టు సీకే జస్టిస్ అరుణ్ పల్లి ఉన్నారు.ఇటీవలే సీజేఐ నేతృత్వంలోని కొలీజియం వీరి పేర్లను కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. వీరిలో వి. మోహన ఒక్కరే సీనియర్ న్యాయవాది. న్యాయవాది మోహన 1988లో కోయంబత్తూరు లా కాలేజీ నుంచి న్యాయశాస్త్ర పట్టా పొందారు. అయిదేళ్ల లా డిగ్రీ మొదటి బ్యాచ్ విద్యార్థి. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులు ఇందు మల్హోత్రా. సీఎస్ వైద్యనాథన్ల వద్ద జూనియర్గా ఉన్నారు. 1996లో ఏఓఆర్ పరీక్ష పాసైన తర్వాత దిల్లీ హైకోర్టు. సుప్రీంకోర్టుల్లో స్వతంత్రంగా ప్రాక్టీస్ ప్రారంభించారు. వివిధ కేసుల్లో సీనియర్ న్యాయవాదులు కపిల్సెబల్, కె.కె.వేణుగోపాల్, పి.చిదంబరం, అరునైట్. అంద్యార్థునలతో కలిసి పనిచేశారు. 2015 ఏప్రిల్ 23న సీనియర్ న్యాయవాది హోదా పొందారు. ఈమె చేరికతో సుప్రీం కోర్టులో మహిళా జడ్జిల సంఖ్య 2కు చేరినట్లయింది.



2వ పేజీలో...

## గిరిజన గూడెం నుంచే ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతకు శ్రీకారం

.. ప్రతి పేదవాడికి పక్కా ఇల్లు

.. ఏ గూడెంలోనూ గుడిసె ఉండనివ్వం

.. సీఎం రేవంత్ రెడ్డికొత్తగూడలో సామూహిక గృహప్రవేశాలు

.. లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశం చేసిన ముఖ్యమంత్రి

**జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి 01:** రాష్ట్రంలోని ప్రతి అర్హ పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కొమురం భీం--ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం కొలాం కొఠారి గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తగూడ గిరిజన గ్రామంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతను రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్మాణం పూర్తిచేసుకున్న లబ్ధిదారుల ఇళ్లను ప్రారంభించి, కుటుంబ సభ్యులతో కలిసి గృహప్రవేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ గిరిజన, ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత



2వ పేజీలో...

## రాష్ట్రంలోని అన్ని డ్యామ్‌ల గేట్ల మరమ్మతులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలి

**రామగుండం ఫ్యాక్టరీ నుంచి ఉత్పత్తి అయ్యే యూరియా అంతా తెలంగాణకే కేటాయించేలా కేంద్ర ప్రభుత్వానికి లేఖ**

**జిల్లాల స్థాయిలో కలెక్టర్లు, ఎస్పీలు నిర్ణీత సమయంలో భేటీ అవుతూ ఉండాలి**

**ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి**

హైద్రాబాద్ జూన్ 01: ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొంటాయని వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణ వాటా జలాలు దక్కేలా చూడాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎగువ రాష్ట్రాలు డ్యామ్‌లు నిండిన తర్వాతే నీళ్లు వదిలే విధానాన్ని పాటిస్తే మనకు ఇబ్బందులు ఎదురవుతాయని అధికారులను అప్రమత్తం చేశారు.వర్షాకాలం వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో తీసుకోవలసిన ముందస్తు చర్యలపై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. సమావేశంలో వ్యవసాయ, నీటి పారుదల, పట్టణాభివృద్ధి, పంచాయతీ రాజ్, ఆరోగ్య, హోం, హైడ్రా, విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.మహారాష్ట్ర, కర్ణాటకల్లోనూ వర్షాభావ పరిస్థితులు నెలకొనేలా పరిస్థితులు ఉన్నందున అంతరాష్ట్ర జలాల్లో ప్రొరేటా ప్రకారం తెలంగాణకు రావాల్సిన వాటా జలాలు వచ్చేలా ఆయా రాష్ట్రాల అధికారులతో ముందుగానే చర్చించి తగిన కార్యాచరణ రూపొందించాలని ముఖ్యమంత్రి నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. మహారాష్ట్రలోని కోయనా డ్యామ్ నీటిని వంద శాతం జల విద్యుదత్పత్తికే మహారాష్ట్ర వినియోగిస్తోందని, ఆ మొత్తం నీటిని మనం తీసుకొని వారికి అవసరమైన విద్యుత్ మనం సరఫరా చేసే అంశంపై ఆ రాష్ట్ర అధికారులతో చర్చించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావును ఆదేశించారు.గోదావరి నది నుంచి ఏటా వేల టీఎంసీల జలాలు సముద్రంలోకి వృథాగా పోతున్నాయని, వరద కూడా చాలా స్వల్ప కాలంలోనే వస్తోందని ముఖ్యమంత్రి గుర్తుచేశారు.

## శాతవాహనలో రెండవ రోజు వ్యాయామ విద్య ప్రవేశ పరీక్షలు

### యువత క్రీడా నైపుణ్యాలు మెరుగుపరచుకోవాలి

– ఆచార్య ఉమేష్



2వ పేజీలో...

**కరీంనగర్ 01:** శాతవాహన విశ్వవిద్యాలయం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న వ్యాయామ విద్య-2026 ప్రవేశ పరీక్షలను రెండవ రోజు విశ్వవిద్యాలయ క్రీడా మైదానంలో ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ లాంఛనంగా ప్రారంభించి మాట్లాడుతూ మొదటిరోజు పరీక్షలు చాలా కట్టుదిట్టంగా నిర్వహించామని వ్యాయామ విద్య పరీక్షలకు ఉన్న డిమాండ్ అనుసరించి కళాశాలలో సీట్లు పెరగాలని, అభ్యర్థులు శారీరక నైపుణ్య పరీక్షలో తమ యొక్క ప్రతిభను చూపాలని దానితో వారికి మెరుగైన మార్కులతో మంచి కళాశాలలో సీటు లభించే అవకాశం కలుగుతుందన్నారు. ప్రస్తుతం పరిమితమైన సీట్లు ఉన్నాయని దాంతో పోటీలలో అభ్యర్థులు తమ శక్తిమేరకు ప్రయత్నం చేసి శారీరక దృఢత్వ పరీక్ష, నైపుణ్య అభివృద్ధి పరీక్షలలో ప్రతిభ చాటుతూ తెలంగాణ పిఈసెట్ 2026 కి అర్హత సాధించాలని కోరారు. కొంతమంది అభ్యర్థులకు జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయి క్రీడలలో పాల్గొన్నట్లయితే వారికి అదనంగా మార్కులు లభించే అవకాశం ఉన్నదని, నైపుణ్యాలను ఇంకా మెరుగుపరుచుకోవాలని వచ్చే సంవత్సరంలోగా తాము 'బహుళ ప్రయోజన కాంప్లెక్స్' నిర్మాణాన్ని పూర్తిచేసి, అత్యాధునిక వసతులు కల్పించి పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు.విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య



## తెలంగాణపై విషం చిమ్ముతున్న పవన్ కళ్యాణ్ విషం

2వ పేజీలో...

హైదరాబాద్లో నవనిర్మాణ సభ ఏంటి ?

తెలంగాణ దిష్టి తగిలిందని ఆనాడు అనలేదా

బిజెపి ప్రోద్బలంతోనే పవన్ యాక్టింగ్

మండిపడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్

సిద్దిపేట,జూన్01: ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్పై తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్లో పవన్ కల్యాణ్ 'నవనిర్మాణ సభ' పెడతాననడాన్ని ఆయన ఆక్షేపించారు. భాజపాతో ఒప్పందం మేరకే పవన్ నటన ప్రారంభించారని ఆరోపించారు. తెలంగాణను భాజపాకు తాకట్టు పెట్టడమే ఆయన చెప్పే నవనిర్మాణమా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల దిష్టి తగిలి కోనసీమ కొబ్బరి చెట్లు ఎండిపోతున్నాయ్ ని పవన్ గతంలో అన్నారని.. ఆ వ్యాఖ్యలపై రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత 11 రోజులు అన్నం మానేశానని పవన్ చెప్పారని గుర్తుచేశారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పవన్ కళ్యాణిపై తీవ్ర విమర్శలు గుప్పించారు.



## తెలంగాణ రక్షన సేన (టీఆర్ఎస్) పార్టీలో చేరిన వాణి రెడ్డి

హైద్రాబాద్ జూన్ 01: బీసీ సంక్షేమ సంఘం ఓబీసీ మహిళా అధ్యక్షురాలు వాణి రెడ్డి నేడు తెలంగాణ రక్షన సేన (టిఆర్ఎస్) పార్టీలో చేరారు ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వాణి రెడ్డికి పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వాణిరెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలతో పాటు ఆర్థికంగా వెనుకబడిన అన్ని కులాలకు సమన్యాయం జరగడం జరగాలంటే అది కల్వకుంట్ల కవితతోనే సాధ్యమవుతుందన్నారు .టిఆర్ఎస్ పార్టీ పెట్టి పెట్టిన అణతి కాలంలోనే ప్రజాదరణ పొందిన కల్వకుంట్ల కవిత పార్టీ నేడు ప్రజల్లోకి దూసుకెళ్తుందని పేర్కొన్నారు. ఆమెపై రోజురోజుకు ప్రజల్లో పెరుగుతున్న ఆరాభిమానాలను తాను ముగ్ధరాల్ని ఆయి పార్టీలో చేరినట్లు వాణిరెడ్డి తెలిపారు పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి పార్టీని మరింత ప్రజల్లోకి తీసుకెళ్లడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అన్ని స్థానాలను గెలుపొంది ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్న ధీమాను వాణిరెడ్డి వ్యక్తం చేశారు.




2వ పేజీలో...

## బండి కోసం మండు టెండలో సైకిల్ యాత్ర

### పెరుగు వెంకటేశ్వర్లు జాతీయవాది

**హైదరాబాద్ 01:** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను రాజకీయంగా దెబ్బతీసేందుకు జరుగుతున్న కుట్రల నుండి కాపాడటంతోపాటు ఆయనకు మానసిక ప్రశాంతత కల్పించాలని కోరుతూ తిరుపతికి చెందిన 46 ఏళ్ల జాతీయ వాది పెరుగు వెంకటేశ్వర్లు "సైకిల్ యాత్ర" చేపట్టారు. తిరుపతి అలిపిరి వద్ద గంగమ్మకు మొక్కులు చెల్లించుకుని శక్తి సంకల్ప యాత్ర పేరుతో గత నెల 25న సైకిల్ యాత్ర ప్రారంభించారు. తిరుపతి మీదుగా మొదలైన సైకిల్ యాత్ర ఒంటిమిట్ట, కడప,నంద్యాల, మైదుకూరు, కర్నూలు మీదుగా తెలంగాణలో అడుగుపెట్టారు. అలంపూర్ మీదుగా పెబ్బేరు, జడ్చర్ల, బాలానగర్, షాద్ నగర్, శంషాబాద్ మీదుగా హైదరాబాద్ చేరుకున్నారు. ప్రతిరోజు సగటున 85 కి.మీల చొప్పున సైకిల్ తొక్కుకుంటూ సోమవారం హైదరాబాద్ కు చేరుకున్నారు. వాస్తవానికి తిరుపతి నుండి కరీంనగర్ వరకు శక్తి సంకల్ప యాత్ర చేపట్టిన పెరుగు వెంకటేశ్వర్లు. బండి సంజయ్ కుమార్ హైదరాబాద్ లోనే ఉన్నారని సమాచారం రావడంతో నేరుగా బంజారాహిల్స్ లోని కేంద్ర మంత్రి బండి సంజయ్ నివాసానికి చేరుకున్నారు. పెరుగు వెంకటేశ్వర్లు సైకిల్ యాత్ర గురించి

# గిరిజన గూడెం నుంచేఇందిరమ్మ ఇళ్ల రెండో విడతకు శ్రీకారం

మొదటిపేజీ తరువాయి...









ఇస్తోందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇళ్లు కేటాయించి ఇప్పటికే 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు చెప్పారు. రెండో విడతలో మరో 2.5 లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నామని వెల్లడించారు. గిరిజన గూడాలు, ఐటీడీఏ పరిధిలోని ప్రాంతాల కోసం ప్రత్యేకంగా 21 వేల ఇళ్లను కేటాయించినట్లు తెలిపారు."ఏ గిరిజన గూడెంలోనూ గుడిసె కనిపించకుండా పక్కా ఇళ్లు నిర్మిస్తాం. ఇల్లు రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇల్లు అందిస్తాం" అని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన వారు నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రభుత్వ సంకల్పానికి సహకరించాలని కోరారు. మహిళా సాధికారతకు పెద్దపీటమహిళలను కుటుంబ పెద్దలుగా గుర్తిస్తూ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని సీఎం పేర్కొన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ, రూ.500కే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు మహిళల ఆర్థిక భారం తగ్గిస్తున్నాయని చెప్పారు. స్వయం సహాయక సంఘాల మహిళల రుణ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలను వ్యాపార రంగంలో భాగస్వాములను చేస్తున్నామని, బస్సులు, పెట్రోల్ బంకులు, సోలార్ ప్లాంట్ల నిర్వహణలోనూ అవకాశాలు కల్పిస్తున్నామని వివరించారు.ఆదివాసీ పిల్లల విద్యపై దృష్టి పెట్టాలిపోటీ ప్రపంచంలో విద్యే విజయానికి మార్గమని పేర్కొన్న ముఖ్యమంత్రి, గిరిజన కుటుంబాలు తమ పిల్లలను తప్పనిసరిగా చదివించాలని సూచించారు. మహిళలు సంపాదనలో కొంత భాగాన్ని పొదుపు చేసుకుంటూ కుటుంబ భవిష్యత్తుకు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.'చేతల ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వం'

రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి పేదవారికి ఇల్లు మంజూరు చేసి గూడు కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలోని మారుమూల గిరిజన గ్రామం నుంచే రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని ప్రారంభించడం సంతోషకరమని పేర్కొన్నారు.గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ పీవీటీజీ గూడాల్లోని అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేయనున్నట్లు తెలిపారు. కూడు, గూడు, గుడ్డతో పాటు నాణ్యమైన విద్య అందించడంపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. జిల్లాలో జనాభా ప్రాతిపదికన మరిన్ని అంగన్‌వాడీ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.లబ్ధిదారుల ఇళ్లలో గృహప్రవేశంకార్యక్రమంలో భాగంగా సిడం కన్నీబాయి, టేకం పగ్గుబాయి, ఆత్రం పోచుబాయిలకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను ముఖ్యమంత్రి ప్రారంభించి కుటుంబ సభ్యులతో కలిసి గృహప్రవేశం చేశారు. అనంతరం గ్రామంలో షియర్‌వాల్ సాంకేతికతతో నిర్మిస్తున్న ఇళ్ల పనులను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్, సీతక్క మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, ఎమ్మెల్యే కోవ లక్ష్మి,,ఎమ్మెల్సీ దండే విఠల్, ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు, సిర్పూర్ కాగజ్ నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు,డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ, మాజీ డీసీసీ విశ్వప్రసాద్ రావు, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అజ్మీరా శ్యాం నాయక్,ప్రజాప్రతినిధులు, అధికారులు, గిరిజన గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బండి కోసం మండు టెండలో సైకిల్ యాత్ర

మొదటిపేజీ తరువాయి...

బీజేపీ కార్యకర్తల నుండి సమాచారం అందుకున్న బండి సంజయ్ పెరుగు వెంకటేశ్వర్లును తన నివాసానికి సాదరంగా ఆహ్వానించారు.తాను జాతీయ వాదినని, జాతీయ వాదులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉండాలనే సంకల్పంతో ఈ యాత్ర చేపట్టానని ఈ సందర్భంగా పెరుగు వెంకటేశ్వర్లు సంజయ్ కు తెలిపారు. మండుటెండను లెక్క చేయకుండా జాతీయ వాదులకు అండగా నిలుస్తూ పెరుగు వెంకటేశ్వర్లు చేస్తున్న "శక్తి సంకల్ప యాత్ర'' అభినందనీయమన్నారు. అనంతరం పెరుగు వెంకటేశ్వర్లును శాలువాతో సన్మానించడంతోపాటు భోజన ఆతిథ్యమిచ్చారు.

## కొనసాగుతున్న ఎండల తీవ్రత

మొదటిపేజీ తరువాయి...

రాష్ట్రంలోని మంచిర్యాల, పెద్దపల్లి, ములుగు, నిర్మల్, కుమ్రం భీం అసిఫాబాద్ జిల్లాల్లో ఆదివారం 45 డిగ్రీలకు పైగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వాతావరణశాఖ తెలిపింది. 22 జిల్లాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రంలో అత్యధికంగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో 45.4 డిగ్రీలు నమోదైనట్టు అధికారులు వెల్లడించారు. హైదరాబాద్ నగరంలో 41.6 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. భానుడి ప్రతాపంతో నిప్పుల కుంపటిగా ఉన్న రాష్ట్రం ఒక్కసారిగా వాతావరణం సాయంత్రం మారింది. అదిలాబాద్ జిల్లా రైతులు మార్కెట్ యార్డులో పోసిన జొన్నలు ముద్దయ్యాయి. మంచిర్యాల జిల్లాలో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షానికి ధాన్యం కొట్టుకుపోయిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాలు పదిరోజుల్లో ప్రవేశించనున్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ రుతుపవనాలు జూన్ 10 నుంచి 12 తేదీల మధ్య రాష్ట్రాన్ని తాకే అవకాశం ఉన్నదని అంచనా వేస్తున్నది. వచ్చే నాలుగైదు రోజుల్లో కేరళతో పాటు తమిళనాడులోని పలు ప్రాంతాలు రుతుపవనాల ప్రవేశానికి అనుకూల పరిస్థితులు ఉన్నట్టు వెల్లడించింది. వచ్చే నాలుగు రోజులు క్రమంగా 2 నుంచి 3 డిగ్రీల మేర గరిష్ఠ ఉష్ణోగ్రతలు తగ్గుతాయని అధికారులు తెలిపారు. జూన్ మొదటి వారంలో రాష్ట్రంలో తెలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని స్పష్టం చేశారు.

## రాష్ట్రంలోని అన్ని డ్యామ్‌ల గేట్ల

# మరమ్మతులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలి

మొదటిపేజీ తరువాయి...

ఈ నేపథ్యంలో ఇటు గోదావరి, అటు ప్రాణహిత‌ల వైపు నుంచి వచ్చే వరదను ఎలా మళ్లించాలనే దానిపై స్పష్టమైన విధానం రూపొందించాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని డ్యామ్‌ల గేట్ల మరమ్మతులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని ఆదేశించారు. డ్యామ్‌ల మెయింటెనెన్స్‌పై వివరాలను అధికారులను ఆరా తీశారు. గతంలో కడెం ప్రాజెక్టులో తలెత్తిన ఇబ్బందులను గుర్తు చేశారు. గేట్ల మరమ్మతులు, మెయింటెనెన్స్‌లకు సంబంధించి ఇప్పటికే రూ. 300 కోట్లు విడుదల చేశామని ఆర్థిక శాఖ అధికారులు తెలిపారునిధులు ఎన్ని అవసరమైనా వెంటనే విడుదల చేయాలని ఆదేశించారు. ఈ వర్షాకాలంలో ఎక్కడైనా డ్యామ్‌ల విషయంలో ఇబ్బందులు తలెత్తితే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హెచ్చరించారు. వాతావరణ శాఖ అంచనాలు, నివేదికలకు అనుగుణంగా పంటల సాగుపై నిర్ణయాలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. పంటల మార్పిడి, పంటల వైవిధ్యత, తక్కువ నీరు వినియోగించుకునే పంటలు, పంట రకాల సాగుపై రైతులకు రైతు వేదికల ద్వారా అవగాహన కల్పించాలని చెప్పారుఈ విషయంలో ఏఐ టెక్నాలజీతో రూపొందించిన వీడియోలను ప్రదర్శించాలని అన్నారు. టీవీ ఛానెళ్లలోనూ ఇందుకు సంబంధించిన ప్రసారాలు అయ్యేలా చూడాలని ఆదేశించారు. పంటల సాగుతో పాటు అవసరమైన విత్తనాలు, ఎరువుల సరఫరాలోనూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.రామగుండం ఫ్యాక్టరీ నుంచి ఉత్పత్తి అయ్యే యూరియా అంతా తెలంగాణకే కేటాయించేలా కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. గతేడాది వరదల సమయంలో కామారెడ్డి, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించిన సమయంలో ఇచ్చిన హామీల అమలు వివరాలను అధికారులను ముఖ్యమంత్రి ప్రశ్నించారు. వరద సందర్భంగా ఇచ్చిన హామీలు, ప్రస్తుత పరిస్థితి, ఏవైనా పెండింగ్ లో ఉంటే అందుకు కారణాలతో నివేదిక సమర్పించాలని ఆదేశించారు.హామీల అమలులో నిర్లక్ష్యపూరితంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. విపత్తుల సమయంలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పశు నష్టం వాటిల్లినప్పుడు తక్షణమే అధికారులు స్పందించాలని సూచించారు. వడగాలులు, వరదల సమయంలో ప్రజలు ప్రాణాలు, ఆస్తులు కోల్పోయినప్పుడు వెంటనే ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి బాధిత కుటుంబాలకు పరిహారం అందేలా చూడాలన్నారు. వరదల సమయంలో దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులు, కూలిన వంతెనల స్థానంలో నూతన వంతెనల నిర్మాణం, ఇతర పనులకు విపత్తు నిర్వహణ శాఖ వద్ద ఉన్న రూ. 1000 కోట్లను నిబంధనల ప్రకారం ఖర్చు చేయాలని చెప్పారు.క్యూర్ పరిధిలోని మూడు మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో వర్షాకాలంలో రోడ్లపై వరద నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. నీరు నిలిచే 141 ప్రదేశాలను గుర్తించి వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ నిర్మించాలని గతంలో నిర్ణయించామని, వాటి పురోగతిపై వివరాలను అడిగారు. పెండింగ్ లో ఉన్న పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని, వాటి పురోగతిపై ఎప్పటికప్పుడు సమీక్షించాలని సీనియర్ అధికారి జయేశ్ రంజన్ ని ముఖ్యమంత్రి ఆదేశించారు. వర్షాభావ పరిస్థితులు నెలకొన్నా హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రంలో ఏ ప్రాంతాలోనూ తాగు నీటి ఇబ్బందులు తలెత్తకుండా ఇప్పటి నుంచే తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

విద్యుత్ శాఖ వర్షాకాలానికి అవసరమైన సామగ్రిని ముందుగానే సమీకరించుకోవాలని సూచించారు. గాలి, దుమ్ము, భారీ వర్షాల పడిన సందర్భాల్లో ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నపుడు, లైన్లు తెగిపోయి సరఫరా నిలిచినప్పుడు తక్షణమే స్పందించి మరమ్మతులు పూర్తి చేసి సరఫరాను పునరుద్ధరించాలని ఆదేశించారు. జిల్లాల స్థాయిలో కలెక్టర్లు, ఎస్పీలు నిర్ణీత సమయంలో భేటీ అవుతూ ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. కలెక్టర్లు, ఎస్పీలు సమన్వయంతో ముందుకు సాగితే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. రాష్ట్ర స్థాయితో పాటు జిల్లా, మండల స్థాయిలోనూ రెవెన్యూ, పోలీసు, వైద్య ఆరోగ్య, విద్యుత్, పంచాయతీరాజ్, పట్టణాభివృద్ధి శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగితే సమస్యలన్నీ పరిష్కారమవుతాయని సీఎం అన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు సత్వరం పరిష్కరించాలి

### కలెక్టర్ చిత్ర మిశ్రా

**జననినాదం,కరీంనగర్01:** ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు.మొత్తం ప్రజావాణికి 188 దరఖాస్తులు వచ్చాయి.ప్రజావాణి కార్యక్రమాన్ని సీఎంఓ అధికారులు పర్యవేక్షిస్తున్నారని సిబ్బంది నిబంధనలు పాటిస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్జీ పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.శాఖల వారీగా పెండింగ్ లో ఉన్నలోకాయుక్త, ఎన్ హెచ్ఆర్సీ తో పాటు కోర్టు కేసుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి:రెడ్ క్రాస్ సేవలను విస్తరించేందుకు, వరదలు, విపత్తులు, ఆపద వేళ బాధితులకు సహాయం అందించేందుకు ఉద్యోగులు రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యత్వం



పొందాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్

**సిద్దిపేట 01:** ప్రజా పాలన ప్రగతి ప్రాణాలిక కార్యక్రమంలో భాగంగా సోమవారం నుండి 12వ వరకు నిర్వహించనున్న పర్యావరణ పరిరక్షణ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కే.హైమావతి జిల్లా అటవీశాఖ అధికారి పద్మజారాణి కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను తెలుపుతూ మరియు అడవులు వన్యప్రాణుల సంరక్షణ కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం నుండి 12వరకు అటవీశాఖ మరియు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారిచే ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, భాగస్వాములై పర్యావరణ పరిరక్షణ, మరియు అడవులు,




వన్యప్రాణుల సంరక్షణకు పాటుపడాలని, అటవీ శాఖ అధికారులు పర్యావరణ పరిరక్షణలో అడవులు, వన్యప్రాణుల, ప్రాముఖ్యత పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి కిరణ్, డిఆర్ఓ నాగరాజమ్మ, అటవీశాఖ అధికారులు, ఇతర అధికారుల తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణపై విషం చిమ్ముతున్న

### పవన్ కళ్యాణ్ విషం

తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా గతంలో వ్యాఖ్యలు చేసిన పవన్ కళ్యాణ్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, తర్వాత హైదరాబాద్లో నవనిర్మాణ సభనిర్వహించాలని డిమాండ్ చేశారు. పవన్ కళ్యాణ్ తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకిస్తూ గతంలో మాట్లాడారని... తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు తాను 11 రోజుల పాటు అన్నం తినలేదని బహిరంగంగా చెప్పారని మంత్రి గుర్తు చేశారు. తెలంగాణపై విషం కక్కుతూ. ప్రజల భావోద్వేగాలను దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేసిన వ్యక్తికి ఇక్కడ సభ నిర్వహించే నైతిక హక్కు లేదన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొంటే తమకుపవన్ కళ్యాణ్ విషంతెలంగాణఎలాంటి అభ్యంతరం లేదని, అయితే అదే రోజున హైదరాబాద్లో నవనిర్మాణ సభ నిర్వహించడం వెనుక రాజకీయ ఉద్దేశాలు లు ఉన్నాయని ఆరోపించారు. తెలంగాణాలో విద్వేషాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందాలనే ప్రయత్నం జరుగుతోందని, ఇందులో బీజేపీతో కళ్యాణ్ కు లోపాయికారీ ఒప్పందం ఉందని విమర్శించారు. తెలంగాణ ప్రజలపై గతంలో చేసిన వ్యాఖ్యలకు పవన్ కళ్యాణ్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన వ్యక్తి ఇక్కడికి వచ్చి సభలు నిర్వహించడం సమంజనం కాదన్నారు. 'తెలంగాణ కళ్ల దృష్టి పడితే కోనసీమ కొబ్బరి చెట్లు ఎండిపోతాయని తెలంగాణసభను గుజరాత్, చెప్పిన పవన్ కళ్యాణ్, తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలి' అని వ్యాఖ్యానించారు. అలాగే నవనిర్మాణ ఉత్తరప్రదేశ్, తమిళనాడు లేదా కేరళలో కాకుండా హైదరాబాద్లోనే ఎందుకు నిర్వహిస్తున్నారో ప్రజలకు చెప్పాలని ప్రశ్నించారు. బీజేపీ నాయకత్వాన్ని మెప్పించడానికే తెలంగాణలో సభలు పెడుతున్నారా నిలదీశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు పవన్ కళ్యాణ్కు అధికార బాధ్యతలు అప్పగించారని, అక్కడి సమస్యలపై దృష్టి సారించాలని మంత్రి సూచించారు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ వంటి కీలక అంశాలపై పోరాడకుండా తెలంగాణలో రాజకీయాలు చేయడం సరైన విధానంకాదన్నారు. తెలంగాణపై వ్యతిరేక భావజాలంతో వ్యవహరించిన పవన్ కళ్యాణ్ తక్షణమే తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, లేకపోతే ప్రజలు దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పవన్ కళ్యాణ్ ప్రజలకు క్షమాపణలు చెప్పిన తర్వాతే ఇక్కడ నవ నిర్మాణ సభ పెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అనువణువునా తెలంగాణపై వ్యతిరేకతను నింపుకున్న పవన్... ఇప్పుడు తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా బీజేపీ ఎజెండాను మోస్తున్నారని మండిపడ్డారు. అస్తిత్వాన్ని

## శాతవాహనలో రెండవ రోజు వ్యాయామ విద్య ప్రవేశ పరీక్షలు

### యువత క్రీడా నైపుణ్యాలు మెరుగుపరచుకోవాలి

మొదటిపేజీ తరువాయి...

సతీష్ కుమార్ మాట్లాడుతూ క్రీడలతో మంచి భవిష్యత్తును నిర్మించుకోవచ్చని, అభ్యర్థులు శారీరకంగా దృఢత్వంగా ఉండడానికి ప్రత్యేక సాధన చేసి శక్తి వేరకు సత్తా చాటి ప్రతిభ సాధించాలన్నారు.వ్యాయామ విద్య ప్రవేశ పరీక్షల కన్వీనర్ ఆచార్య రాజేష్ కుమార్ మాట్లాడుతూ వేసవి తాపం వలన అభ్యర్థులు అలసిపోకుండా ఉండడానికి ఉదయం 6:30 నుండి అన్ని సౌకర్యాలతో పరీక్షలు నిర్వహిస్తున్నామని రేపటినుండి మహిళలకు పరీక్షలు జరుగుతాయని,అనుభవిజ్ఞులైన టెస్టర్ లతో అభ్యర్థులకు దేహదారుఢ్య శారీరక పరీక్షలు నిర్వ నిర్వహిస్తున్నామని తెలిపారు.రెండవరోజు బ్యాచిలర్ వ్యాయామ విద్యలో 712 దరఖాస్తు చేసుకోగా అందులో 531 మంది ప్రవేశ పరీక్షలో పాల్గొనగా 181 మంది పరీక్షకు గైర్హాజరయ్యారని అలాగే డిప్లమా వ్యాయామ విద్యలో 285 మంది దరఖాస్తు చేసుకోగా 190 మంది పరీక్షలకు హాజరవుగా 95 మంది గైర్హాజరయ్యారని శారీరిక సామర్థ్య పరీక్షల్లో భాగంగా పురుషుల విద్యార్థులకు 100 మిాటర్లు, 800 మిాటర్ల పరుగు, షాట్ పుట్, లాంగ్ జంప్, హై జంప్ పోటీలు నిర్వహించామని శరీర నైపుణ్య పరీక్షలకు సంబంధించి ఫుట్ బాల్ , వాలీబాల్, ఖో ఖో, క్రికెట్, కబడ్డీ పరీక్షలు నిర్వహించి నైపుణ్య పరీక్షలను పూర్తి చేశారని తెలిపారు.ఈ వ్యాయామ విద్య పరీక్ష రెండవ రోజు రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్, శాతవాహన స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డాక్టర్ నజీముద్దీన్ మునవర్, డాక్టర్ దీప్లా, డాక్టర్ జగన్, డాక్టర్ సుధాకర్ రావు,ఆచార్య సునీల్ కుమార్, శాతవాహన పీడీ విజయ్ కుమార్,వివిధ విశ్వవిద్యాలయ వ్యాయామ అధికారులు, వ్యాయామ శిక్షకులు పాల్గొని పరీక్షలను నిర్వహించారు.

# అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ • 291 దరఖాస్తులు స్వీకరణ**



**జననినాదం,రాజన్న సిరిసిల్ల 01:** ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుండి 291 దరఖాస్తులు స్వీకరించారు. అధికారులు బాధ్యతగా వ్యవహరించి ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. కాగా ప్రజావాణి మొత్తం 291 దరఖాస్తులు వచ్చాయి. డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలిజిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం తో పాటు సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా రెవెన్యూ డివిజన్ల కార్యాలయాలలోనూ ప్రజావాణి కొనసాగుతుందని, స్థానిక ప్రజలు తమ అర్జీలు అందించాలని సూచించారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# కల్వర్టు నిర్మాణానికి భూమిపూజ

**రూ. 30 లక్షలతో పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

**జననినాదం,సిర్పూర్(యు),ఇచ్చోడ 01:** మండలంలోని గుండివాగు గ్రామ రహదారిపై ఎదురవుతున్న ప్రయాణ కష్టాలకు త్వరలోనే పరిష్కారం లభించనుంది. రూ. 30 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన కల్వర్టు పనులకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సోమవారం భూమిపూజ చేశారు. గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యేకు స్థానికులు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అత్యంత ప్రాధాన్యతతో ఈ కల్వర్టును మంజూరు చేయించినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో ఇదే గ్రామంలో మరో కల్వర్టు నిర్మాణాన్ని కూడా చేపడతామని హామీ ఇచ్చారు. గుండివాగు గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి, మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ



ఎంపీపీ ప్రీతం రెడ్డి, మండల కన్వీనర్ కృష్ణ రెడ్డి, సర్పంచ్ గణపత్, ఇచ్చోడ ఉప సర్పంచ్ శిరీష్ రెడ్డితో పాటు నాయకులు మహేందర్ రెడ్డి, పాండు, రషీద్, సుభాష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి 01:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, మంచిర్యాల తహసిల్దార్ రహతుల్లా లతో కలిసి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వేడుకలకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, ఇతర ఏర్పాట్లు చేయాలని అధికారులకు




సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొ

# మారుమూల తిర్యాణి నుంచి జాతీయ స్థాయి ర్యాంకు

**జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో 1487వ ర్యాంకు సాధించిన హర్షిని**

**జననినాదం,తిర్యాణి 01:** జేఈఈ అడ్వాన్స్‌డ్-2026 ఫలితాల్లో తిర్యాణి మండల కేంద్రానికి చెందిన బొగ్గుల హర్షిని జాతీయ స్థాయిలో 1487వ ర్యాంకు సాధించి ప్రతిభ చాటింది. సోమవారం విడుదలైన ఫలితాల్లో ఆమె ఈ ఘనత సాధించడంతో కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. హర్షిని తండ్రి బొగ్గుల సకారం స్థానికంగా మెడికల్ షాపు నిర్వహిస్తున్నారు. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన హర్షిని కష్టపడి చదివి ఈ విజయం అందుకుంది. రోజూ ప్రణాళికాబద్ధంగా చదవడంతో పాటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహమే తన విజయానికి కారణమని ఆమె తెలిపింది. ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవడమే తన లక్ష్యమని పేర్కొంది. మారుమూల తిర్యాణి మండలం నుంచి జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో జాతీయ స్థాయి ర్యాంకు సాధించడం గర్వకారణమని స్థానిక






ప్రజాప్రతినిధులు, అధికారులు అభినందించారు. హర్షిని భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# తెలంగాణ అస్తిత్వ నాదం- సాంస్కృతిక సౌరభం !!

కోటి రతనాల వీణపై కదిలిన అమృతనృత్యం మన తెలంగాణ!
ఇది కేవలం మట్టి కాదు, వీరుల నెత్తురు రాసిన మహాకావ్యం.
యాసలో అమాయకత్వం, భాషలో బతుకు చిత్రం,
కంటిపాపలా కాపాడుకునే సంస్కృతికి ఇది నిత్య నిదర్శనం.
జై తెలంగాణా! జై జై తెలంగాణా...!!!
అణచివేతపై గర్జించిన ఉప్పెన మన ఉద్యమం.
వెనుదిరగని అడుగులతో, చీకట్లను చీల్చిన ఉదయభానుడు.
కపటపు మాటల కోటలను కూల్చి,
ప్రగతి బాటలో దూసుకుపోతున్న అజేయ శకమిది.
జై తెలంగాణా! జై జై తెలంగాణా...!!!
కృష్ణమ్మ, గోదారమ్మల గలగలలు ఈ నేలకు వేదమంత్రాలు.
తంగేడు వనాల్లో ప్రకృతి పరవశం,
మట్టిని నమ్మిన రైతన్నల చెమట చుక్కల్లో పసిడి పంటల సంబరం.
పోరాటాల పురిటిగడ్డపై, సాంప్రదాయాల సిరివెన్నెల కురుస్తోంది.
జై తెలంగాణా! జై జై తెలంగాణా...!!!
రంగురంగుల పూల గోపురం... బతుకమ్మల కోలాహలం!
ఆడపడుచుల ఆత్మగౌరవమై, నట్టింట వెలిగిన మణిహారం.




తరతరాల ప్రేమానురాగాలను భావితరాలకు అందిస్తూ,
జగతి మెడలో విజయమాలగా నిలిచింది మన సంస్కృతి.
జై తెలంగాణా! జై జై తెలంగాణా...!!!
కలల సాకారమిది... కవుల కలాల గీతమిది!
జానపదాల జైత్రయాత్రలో, తెలుగు బిడ్డల కీర్తి పతాకమిది.
నిండు నూరేళ్ళ కాంతిరేఖయై, ఆకాశంలో ధ్రువతారయై,
శాశ్వతంగా వర్ధిల్లే అస్తిత్వ వైభవమిది.
జై తెలంగాణా! జై జై తెలంగాణా...!!!

**-జాటావత్ రాజు (యువ కవి, రచయిత)**
**తెలంగాణ విశ్వవిద్యాలయం, నిజామాబాద్.**
**(జూన్ 2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం)**

# సి ఎం ఆర్ లక్ష్యాలను నిర్ణీత గడువు లోగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి 01:** రైతు సంక్షేమంలో ప్రభుత్వం చేపట్టిన కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యం కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని, రైస్ మిల్లుల నిర్వాహకులు సి.ఎం.ఆర్. లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని హాజీపూర్ మండలంలోని ఎస్ ఆర్ ఎం రైస్ మిల్ ను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు తో, గాయత్రి రైస్ మిల్ ను మండల తహసిల్దార్ పుష్పలత తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులు, గోదాములకు తరలించడం జరుగుతుందని తెలిపారు. రైస్ మిల్లుల కేటాయించిన ధాన్యం సి ఎం ఆర్ ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా అధికారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. లక్షెట్టిపేట మండల కేంద్రంలోని శ్రీరామ రైస్ మిల్ ను మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి





సందర్శించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అనంతరం దండేపల్లి మండలంలోని జై యోగేశ్వర రైస్ మిల్, దండేపల్లి, కొర్విచెల్మ లలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను మండల తహసీల్దార్ రోహిత్ దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ లతో కలిసి పరిశీలించారు. కొనుగోలు ప్రక్రియను ఎలాంటి అవాంతరాలు లేకుండా పారదర్శకంగా, వేగంగా నిర్వహించాలని తెలిపారు. ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు, తూకం యంత్రాలు, ప్యాడీ క్లీనర్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని గోదాములలో నిల్వ చేయాలని తెలిపారు. ధాన్యం నిల్వ, తరలింపులో ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశిత సమయానికి అనుగుణంగా ధాన్యం ప్రక్రియను వేగవంతం చేయాలని, లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి.. సంరక్షించాలి

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**పర్యావరణ ఉత్సవాలు కింద మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్, ఎస్పీ, డీఎఫ్ఓ, జిల్లా అధికారులు, యువత**

**రాజన్న సిరిసిల్ల 01:** వాతావరణ సమతుల్యత.. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని.. వాటిని సంరక్షించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జూన్ 1 వ తేదీ నుంచి 12 వ తేదీ వరకు పర్యావరణ ఉత్సవాలలో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం సమీపంలో జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, జిల్లా అటవీ శాఖ అధికారి ఎస్ సత్యనారాయణ, జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ, డీఎఫ్ఓ, జిల్లా అధికారులు, యువత, విద్యార్థులు మామిడి మొక్కలు నాటి.. నీటిని పోశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా తమ ప్రాంతాల్లోని ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. మొక్కలు నాటడంతో ప్రస్తుతంతో పాటు భవిష్యత్



తరాలకు ఎంతో మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. పర్యావరణ ఉత్సవాల కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమాల్లో అందరినీ భాగస్వామ్యం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్నుద్దీన్, ఉద్యానవన శాఖ అధికారి శరత్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హామీలు నెరవేర్చాకే సీఎం పర్యటన చేయాలి

**బీజేపీ నేతల డిమాండ్.. ముందస్తు అరెస్టులపై ఆగ్రహం**

**జననినాదం, తిర్యాణి ,సిర్పూర్(యు)01:** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేసిన తర్వాతే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జిల్లాలో పర్యటించాలని బీజేపీ తిర్యాణి మండల ఎన్నికల కన్వీనర్ పులి వెంకటేష్ అన్నారు. కాగజ్ నగర్ ఎక్స్‌రోడ్ లో ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ అభిప్రాయాలు వ్యక్తం చేసిన ఆయనను, బీజేపీ మండల అధ్యక్షులు సారా రమేష్ గౌడ్ లను పోలీసులు సోమవారం ముందస్తుగా అరెస్టు చేసి తిర్యాణి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు పూర్తవుతున్నప్పటికీ రైతులు, నిరుద్యోగులు, మహిళలు, యువతకు ఇచ్చిన పలు హామీలు ఇంకా అమలు కాలేదన్నారు. హామీల అమలుపై సమాధానం చెప్పకుండా ప్రభుత్వం ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులపై ముందస్తు అరెస్టులు, నిర్బంధాలు కొనసాగడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. ప్రభుత్వం మారినా పాలనా విధానంలో మార్పు కనిపించడం లేదని విమర్శించారు. ప్రజల సమస్యలపై ప్రశ్నించే గొంతుకలను అణచివేయడం సరికాదని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించాలని వారు డిమాండ్ చేశారు.





# దిశానిర్దేశంతో ట్రాఫిక్ సులభతరం ? వాహనదారుల హర్షం

పెద్ది సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్ సందర్భంగా ఎన్‌టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు, ఆదేశాల మేరకు, ట్రాఫిక్ డీసీపీ షరీనా బేగం, పర్యవేక్షణలో ట్రాఫిక్ ఏసీపీలు మరియు సిబ్బంది చేపట్టిన ప్రత్యేక దిశానిర్దేశ చర్యలు వాహనదారుల ప్రశంసలు అందుకుంటున్నాయి. కార్యక్రమానికి హాజరయ్యే అభిమానులు, అతిథులు మరియు ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పార్కింగ్ ప్రాంతాలకు చేరుకునేలా ప్రధాన కూడళ్లు, జంక్షన్లు, పార్కింగ్ ప్రాంతాల వద్ద ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేకంగా క్యూ ఆర్ కోడ్‌లతో కూడిన దిశానిర్దేశక ప్లకార్డులను ఏర్పాటు చేసి మార్గనిర్దేశం చేస్తున్నారు. ప్లకార్డులపై ఉన్న క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా వాహనదారులు తమకు కేటాయించిన పార్కింగ్ ప్రాంతానికి సులభంగా చేరుకునే అవకాశం కల్పించారు. ఈ వినూత్న చర్యతో వాహనదారులు సరైన మార్గాల్లో ప్రయాణించి తమ వాహనాలను నిర్దేశిత పార్కింగ్ స్థలాల్లో నిలిపివేయగలుగుతున్నారు. ఫలితంగా ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గి, వాహనాల రాకపోకలు సాఫీగా సాగుతున్నాయి. ప్రజల సౌకర్యం, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ మరియు కార్యక్రమం విజయవంతమైన నిర్వహణ లక్ష్యంగా చేపట్టిన ఈ ముందుచూపు చర్యపై వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తూ ట్రాఫిక్ అధికారులను అభినందిస్తున్నారు.



# పిడుగుపాటు బాధిత కుటుంబానికి మంత్రుల పరామర్శ

**రూ. 5 లక్షల ఎక్స్ గ్రేషియా అందిస్తాం**
**మంత్రి సీతక్క**
**కొలాం గిరిజన పిల్లలు చదువుపై దృష్టి పెట్టాలి**
**జూపల్లి కృష్ణారావు**
**తక్షణ సాయంగా రూ.30 వేల అందజేత**
**50 కోలాం కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు**



**జనని నాదం, తిర్యాణి 01:** రెబ్బెన మండలంలో ఇటీవల పిడుగుపాటుకు మృతి చెందిన దంపతుల కుటుంబాన్ని రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క సోమవారం పరామర్శించారు. మృతుల స్వగ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చి, తక్షణ సాయంగా రూ.30 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బాధిత కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందించడంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల్లో మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. బాధిత కుటుంబాల పిల్లల చదువు, జీవనోపాధికి అవసరమైన సహాయాన్ని అందిస్తామని చెప్పారు. కొలాం గిరిజనులు తమ పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని కోరారు. ప్రభుత్వం గురుకులాలు, హాస్టళ్లు, స్కాలర్‌షిప్‌లు, ఉచిత పుస్తకాలు, యూనిఫాంలు అందజేస్తోందని పేర్కొన్నారు. డ్రాపౌట్లు లేకుండా పిల్లలను బడులకు పంపాలని తల్లిదండ్రులకు సూచించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ టేకం భీమ్, రాజుబాయి మృతి కుటుంబానికి తీరని లోటని అన్నారు. వర్షాకాలంలో ఉరుములు, మెరుపులు సంభవించే సమయంలో చెట్ల కింద, బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని గిరిజనులకు సూచించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరఫున తక్షణమే ఎక్స్‌గ్రేషియా అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అనంతరం మండలంలోని కొలాం గూడెంలో నివసిస్తున్న 50 పీవీటీజీ కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. శిథిలావస్థలో ఉన్న గుడిసెలను పరిశీలించి, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇళ్లు మంజూరు చేసి నిర్మాణాలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్యామ్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నైతం రామచందర్, హేమలత, బుద్దె విజయ్, అంకం గౌరయ్య, బొల్లం వెంకన్న, బొల్లం రాకేష్, బుర్ర రమేష్, కూన సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తే అరెస్టులా?

**సీఎం పర్యటన నేపథ్యంలో బీఆర్ఎస్ నేతల నిర్బంధం**





**జనని నాదం, తిర్యాణి 01:** ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు హన్మండ్ల జగదీష్, మాజి జెడ్పిటిసి ఆత్రం చంద్రశేఖర్, పిఏసిఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, ముత్యం రాజయ్య నాయకులను పోలీసులు సోమవారం ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఇప్పటికీ అమలు చేయలేదని విమర్శించారు. ఉద్యోగులు, రైతుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం చిత్తశుద్ధి చూపడం లేదన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం వాటిపై ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని ఆరోపించారు. వందలాది హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం వాటిని నెరవేర్చకుండా, ప్రశ్నిస్తే అరెస్టులకు పాల్పడడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. ప్రభుత్వం ప్రజల సమస్యలపై దృష్టి సారించి హామీల అమలుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# నూతన ఎంపీడీఓను సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు



**జనని నాదం,తిర్యాణి 01:** మండల నూతన ఎంపీడీఓను బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, జిల్లా నాయకుడు హన్మండ్ల జగదీష్ సోమవారం సోమవారం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మండల అభివృద్ధికి అధికారులు ప్రజాప్రతినిధులతో సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, వైస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, గోయగాం సర్పంచ్ టేకం భీము, గ్రామ కమిటీ అధ్యక్షుడు పొలస రమేష్, తిర్యాణి ఉపసర్పంచ్ చేని కుమార్, మాజీ జడ్పీటీసీ ఆత్రం చంద్రశేఖర్, మండల నాయకులు ముత్యం రాజయ్య, ఆకుల సత్తయ్య, మాజీ ఉపసర్పంచ్ తోట లచ్చన్న, అట్టెం సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# కడప జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న నైట్ పెట్రోలింగ్



**కడప01:** జిల్లా వ్యాప్తంగా నైట్ పెట్రోలింగ్ ముమ్మరంగా కొనసాగుతోంది. నియంత్రణే లక్ష్యంగా పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వర్తిస్తున్నారు. నేర నియంత్రణతో పాటు అసాంఘిక కార్యకలాపాల కట్టడి, ప్రజల్లో భద్రత భావాన్ని పెంపోదించడం కోసం ప్రతీ రోజు నైట్ పెట్రోలింగ్ విధులు కొనసాగుతున్నాయి. లాక్డ్ హౌస్ ( తాళాలు వేసిన ఇళ్లు ) వద్ద దొంగతనాలు జరగకుండా ప్రత్యేకంగా నిఘా ఉంచారు. కింది స్థాయి సిబ్బంది నుండీ ఎస్సైలు, సి.ఐ లు, డీఎస్పీల దాకా రాత్రి వేళ మరింత అప్రమత్తత తో గస్తీ విధులు, పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. బీట్ తనిఖీ అధికారులు, సిబ్బంది వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి రవాణా వివరాలు, కొత్త వ్యక్తుల వివరాలు ఆరా తీసి అక్రమ రవాణాను అరికట్టే చర్యలు తీసుకుంటున్నారు. బీట్ తనిఖీ అధికారులు తరచూ బీట్ పాయింట్స్ తనిఖీ చేసి, సిబ్బందిని అప్రమత్తం చేస్తూ ఎటువంటి నేరాలు జరగకుండా పకడ్బందీగా గస్తీ విధులు నిర్వర్తించేలా చేస్తున్నారు.లాడ్జి రూమ్స్ లో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ?? లాడ్జిలో ఉంటున్న వారి అధార్ కార్డు పరిశీలించి వివరాలు సేకరించారు. లాడ్జిలో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తుంటే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ?? నైట్ పెట్రోలింగ్ ముమ్మరం చేసి అనుమానాస్పద/కొత్త వ్యక్తుల యొక్క వివరాలు ఆరా తీశారు. పాత నేరస్తులు, అనుమానితులు, చెడునడత కలిగిన వారి పై నిఘాను పెడుతున్నారు.

# వికారాబాద్ జిల్లా కేంద్రంలో విషాదం

**మహావీర్ హాస్పిటల్లో ఐదు నెలల పసిబిడ్డ మృతి**



**వికారాబాద్01:** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని మహావీర్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న ఐదు నెలల పసిబిడ్డ మృతి చెందడంతో తీవ్ర విషాదం నెలకొంది. నవాబ్పేట్ మండలం మినాపల్లి గ్రామానికి చెందిన జోగు మధుకర్, మౌనిక దంపతుల ఐదు నెలల పసిబిడ్డ అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే తమ బిడ్డ మృతి చెందిందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పసిబిడ్డ మృతితో ఆస్పత్రి ఆవరణలో తల్లిదండ్రులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ ఘటనతో ఆస్పత్రి వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు, బంధువులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది..

# మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌తో మంత్రి లోకేష్ భేటీ



**ఆంధ్రప్రదేశ్ 01:** ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముంబైలో సోమవారం మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌తో భేటీ అయ్యారు. సాదర స్వాగతం పలికిన సీఎంను మంగళగిరి చేనేత శాలువాతో సత్కరించి, శ్రీవారి ప్రతిమను లోకేష్ అందజేశారు. ఈ సందర్భంగా గణేష్ ప్రతిమను సీఎం బహుకరించారు. ఏపీకి వచ్చిన పెట్టుబడులు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి మంత్రి లోకేష్ మహారాష్ట్ర సీఎంకి వివరించారు. ఏపీ విద్యా శాఖలో తీసుకువచ్చిన సంస్కరణలు, స్కిల్ డెవలప్మెంట్ విధానాలు తెలియజేశారు. మహారాష్ట్ర ఐటీ, విద్యా శాఖలో అమలవుతున్న అత్యుత్తమ విధానాలు సీఎంను అడిగి లోకేష్ తెలుసుకున్నారు.

# సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో పాటు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా కల్పించేలా చర్యలు

**చామవరంలో పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు**



**కాకినాడ 01:** తుని నియోజకవర్గం చామవరంలో పేదల సేవలో కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ జూన్ 4వ తేదీ చరిత్రలో నిలిచిపోయే రోజు. రాష్ట్రంలో విధ్వంసక పాలకుల నుంచి విముక్తి కలిగిన రోజ అది. కూటమిగా మీ అందరి మద్దతుతో అధికారం చేపట్టిన రోజు. గత పాలన అంతా విధ్వంసకర పాలన, బహిరంగంగా నవ్వాలనుకున్నా ప్రజలంతా భయపడే పరిస్థితి. ప్రజలు సమావేశాల నుంచి వెళ్లి పోకుండా కందకాలు తవ్వి, ఫెన్సింగ్లు వేసి మరీ సమావేశాలు నిర్వహించే పరిస్థితి ఉండేది. మన ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజు నుంచి పేదల కోసం పనిచేస్తున్నాం. దానికి నిదర్శనమే పింఛన్ల పెంపు. పేదరికం లేని సమాజం చూడాలనేది నా కల. పేదల కనీస అవసరాలు తీర్చాలని నేనూ ఎప్పుడూ భావిస్తాను. రూ.10 లక్షల కోట్ల అప్పులు, బకాయిలు ఉన్నా... తొలి నెల నుంచే పింఛన్లు పెంచి ఇచ్చాను.

పెన్షన్లు ఒకేసారి రూ.1,000 పెంచి రూ.4 వేలు చేశాం. దివ్యాంగులకు రూ.6,000 చేశాం. ఆరోగ్య పెన్షన్లు రూ.10 వేలకు, రూ.15 వేలకు పెంచాం. 2024 జూలై నుంచి ఇప్పటివరకు మొత్తం రూ.65,887 కోట్లు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల రూపంలో అందించామని అన్నారు. ఏడాదికి దాదాపు రూ.32 వేల కోట్లు ఈ ఒక్క పథకానికే ఖర్చు పెడుతున్నాం. దేశంలోని మరే రాష్ట్రంలోనూ ఇంత పెద్ద మొత్తంలో, ఇంత ఎక్కువ మందికి పింఛన్లు ఇవ్వడం లేదు. బటన్ నొక్కితే పైశాచిక ఆనందం ఉంటుంది తప్ప ప్రజలను కలిసి వారి కష్ట సుఖాలు తెలుసుకునే పరిస్థితి ఉండదు. అందుకే ప్రతీ నెలా 1 తేదీన ప్రజలను నేరుగా కలుసుకుని పెన్షన్లు అందిస్తున్నాం. ఈ నెలలో రాష్ట్రంలో 62.34 లక్షల మందికి, రూ.2,729 కోట్లు పెన్షన్ల రూపంలో పంపిణీ చేస్తున్నాం. ఒకటీ రెండు నెలల పాటు ఏ కారణం చేత అయినా పెన్షన్లు తీసుకోకపోయినా మూడో నెల అన్నీ కలిపి ఇస్తున్నాం. ఈనెల కొత్తగా మరో 5,606 మందికి రూ.2.24 కోట్లు స్పౌజ్ పెన్షన్ల కోసం మంజూరు చేశాం. రాష్ట్రంలో చాలా మంది పేద కుటుంబాలకు 2 నుంచి 4 సంక్షేమ పథకాలు అందుతోన్నాయి. తల్లికి వందనం, స్త్రీశక్తి, అన్నదాత సుఖీభవ, ఆటోడ్రైవర్ సేవలో, మత్స్యకారుల సేవలో ఇలా వేర్వేరు పథకాలు వస్తున్నాయని అన్నారు. దివ్యాంగశక్తి పేరిట దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. చేనేత కుటుంబాలకు 200 యూనిట్లు, పవర్ లూమ్స్కు 500 యూనిట్ల విద్యుత్ ఉచితంగా అందిస్తున్నాం. ఈ పథకాలన్నీ పేదల జీవన ప్రమాణాలు పెంచాలన్నదే కూటమి ప్రజాప్రభుత్వ లక్ష్యం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో పాటు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా కల్పించేలా చర్యలు చేపట్టాం. 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. వాటిద్వారా 23 లక్షల ఉద్యోగాలు కూడా మన యువతకు వస్తాయి. మన రాష్ట్ర యువత ఎవరూ ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రణాళికలు చేస్తున్నాం. కాకినాడ సమీపంలో గ్రీన్ అమ్మోనియో రూ.80 వేల కోట్లతో పరిశ్రమ ఏర్పాటు చేస్తోంది. తుని పక్కనే అనకాపల్లి వద్ద ఆర్సెలార్ మిట్టల్ ఓ స్టీల్ సిటీని ఏర్పాటు చేస్తోంది. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ వస్తోంది. మన యువత ఈ అవకాశాలను వినియోగించుకోవాలని కోరుతున్నాం. పీఎం సేతు కింద యువతకు స్కిల్ డెవలప్మెంట్ చేస్తున్నాం. ఏడాదికి 25 వేల మంది యువతకు శిక్షణను పీఎం సేతు



# వేముల" జన్మదిన వేడుకలకు "కవ్వంపల్లి" హాజరు



**కరీంనగర్ 01:** హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో సోమవారం జరిగిన ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యుడు వేముల వీరేశం జన్మదిన వేడుకలకు మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, డాక్టర్ సెల్ సలహాదారు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రత్యేకంగా హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వేముల వీరేశంకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి, కేక్ కట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజా సేవలో వేముల వీరేశం మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని, ఆయురారోగ్యాలతో ప్రజలకు సేవ చేసే అవకాశం కలగాలని ఆకాంక్షించారు. వేముల వీరేశం ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ముస్తాబాద్ మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన జ్యోతి...



**రాజన్న సిరిసిల్ల 01:** ముస్తాబాద్ మండల నూతన ఎస్సైగా జి.జ్యోతి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్సై గణేష్ సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్‌కు బదిలీ కావడంతో, ఆయన స్థానంలో జ్యోతి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సిబ్బంది ఆమెకు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. మండలంలో శాంతి భద్రతలను కాపాడటంతో పాటు, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# రైతుల భూ సమస్యలను పరిష్కరించాలి

**తుగ్గలి01:** గత మూడు సంవత్సరాల నుండి ఆన్లైన్ నందు పెండింగ్లో గల రైతుల భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం పార్టీ నాయకులు సోమవారం రోజున తుగ్గలి తహసిల్దార్ రవి కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎర్రగుడి, ఉప్పర్లపల్లె, తుగ్గలి, మదనంతపురం తదితర గ్రామాలలో గల భూ సమస్యలను పరిష్కారం చేయాలని ఎన్నోసార్లు అర్జీలు అందజేసిన సమస్యలు పరిష్కారం కాలేదని, ఇప్పటికైనా ప్రత్యేక చొరవ చూపించి రైతులకు సంబంధించిన పంట పొలాల హెచ్చుతగ్గుల విస్తీర్ణంను సరిచేయాలని వారు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు, సిపిఎం నాయకులు రంగప్ప, రంగస్వామి, బెన్నీ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Ownedby **JADAV ROHIDAS,** and Printed at RATNA GRAPHICS Printing press (Name&Adress) 2-3-703/7,Tirumalanagar colony,amberpet,policeline,Hyderabad,Telangana-500013 Published from H.No 12-27 Village;FatkalMangi,Mandal;Lingapur, Kumrambheem Asifabad, Adilabad,Mancherial,TELANGANA-504293.**Editor: JADAV ROHIDAS.RNI NO:TGTEL/25/A0870, Email: jananinadam@gmail.com**.Phone no:9550100197,9490111460